## 98 డిఎస్సీ క్వాలిఫైడ్స్ నమోదు

భట్టిప్రోలు, జనవరి 29 ప్రభాతవార్త: విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేర 98 డిఎస్సీ క్వాలిఫైడ్స్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా 98 డిఎస్సీ కార్యదర్శి కస్తూరి కృష్ణసాయిప్రసాద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ నెల 31వ తేదీ లోపు హైద్రాబాద్‌కు నమోదు నివేదికను పంపాల్సి ఉన్నందున దరఖాస్తుదారులు స్వయంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం 12 గంటల లోపు దరఖాస్తులు అందజేయాలని ఆయన కోరారు.




## విద్యార్థులకు క్రమశిక్షణ ముఖ్యం

నగరం, జనవరి 29 ప్రభాతవార్త: విద్యార్థులు క్రమశిక్షణతో రాణిస్తే భవిష్యత్తులో మంచి స్థానం సాధించగలరని ప్రిన్సిపాల్ గోపిచంద్రస్వామి అన్నారు. మంగళవారం స్థానిక వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో జరిగిన తృతీయ సంవత్సరం డిగ్రీ విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి రాజనీతిశాస్త్ర అధ్యాపకుడు అనగాని హరికృష్ణ అధ్యక్షత వహించారు. గోపిచంద్రస్వామి మాట్లాడుతూ డిగ్రీ అనంతరం ఏయే కోర్సులతోప్రయోజనం ఉంటుందో అవగాహన అవసరమన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.సాంబశివరావు, ప్రకాష్, కనకరత్నం, వి.విష్ణువర్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

**రేపల్లె, భట్టిప్రోలు, నగరం, నిజాంపట్నం**

## 'వార్త','గ్లోబల్' వైద్యశిబిరం

ఐలవరం(భట్టిప్రోలు), జనవరి 29 ప్రభాతవార్త:అత్యంత ఖరీదుతో కూడిన వైద్యాన్ని ఉచితంగా పేదలకు అందించే ఉద్ధేశ్యంతో పల్లెప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు గ్లోబల్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కె.ఉదయ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ఐలవరంలో స్థానిక శ్రీమార్కండేయ పద్మశాలీయ బహుత్తమ సంఘం కళ్యాణమండపంలో గ్లోబల్ హెల్పింగ్ హ్యాండ్స్, 'వార్త' తెలుగు జాతీయ దినపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో 6వ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ జొన్నాదుల శివపార్వతి ప్రారంభించారు. ఉదయకుమార్ మాట్లాడుతూ వైద్యులు అందుబాటులో లేని పల్లె ప్రాంతాలలో వార్త దినపత్రిక సహకారంతో పేద, బడుగు, బలహీన వర్గాల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మాచర్ల హేమసుందరరావు, మాజీ సర్పంచ్ జె.వెంకటేశ్వర్లు, డాక్టర్లు ప్రసన్నకుమార్, రమేష్, హారణి, లూసీ, ఎలీసా, విజయ కుమార్, శారద, సత్యనారాయణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దాతలు చేయూతనివ్వాలి:మంత్రి మోపిదేవి

నగరం, జనవరి 29 ప్రభాతవార్త: దాతలు ముందుకువచ్చి చేయూతనిస్తే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనిరాష్ట్రమంత్రి మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. మంగళవారం మండలంలోని వెనిగళ్ళవారిపాలెంలో యార్లగడ్డ అనసూయమ్మ జ్ఞాపకార్థం కుమారులు వెంకటరమణ, వాసుదేవ రావు, కుమార్తె జలజాక్షిలు ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి 39 మంది లబ్దిదారులకు రూ.2 లక్షల చెక్కును మంత్రి మోపిదేవికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యార్లగడ్డ సోదరులను ఆదర్శంగా తీసుకుని గ్రామాభివృద్ధికి ఎన్ఆర్ఐలు కృషి చేయాలన్నారు. ఎస్సీ కాలనీకి ఇళ్ళస్థలాల నిమిత్తం రైతు చిరకాల సాంబశివరావు నుంచి ఎకరం భూమిని మంత్రి సేకరించారు. గ్రామంలో సిమెంటు రోడ్ నిర్మాణానికి


మంత్రి మోపిదేవికి చెక్కును అందజేస్తున్న జలజాక్షి

50శాతం నిధులను సమకూరుస్తామని యార్లగడ్డ సోదరులు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి చింతల తులశమ్మ, జడ్పీటిసి విచారపు ప్రేమసుధాకరరావు, తహశీల్దార్ ఖాన్, ఎంపిడిఓ జె.సి.సుబ్బారావు, ఎంఇఓ జి.రామకృష్ణప్రసాద్, సర్పంచ్ వసంతరావు, హౌసింగ్ ఎఇ గాంధీ, కాంగ్రెస్ నాయకులు విచారపు వీరయ్య, చిరకాల చలమయ్య, కార్యదర్శి మల్లేశ్వరి, ఎంఎల్ఓ వై.శ్రీనివాసరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల శ్రీకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్స్‌లో తనిఖీ

రేపల్లె, జనవరి 29 ప్రభాతవార్త: పట్టణంలోని నాలుగు ప్రభుత్వ వసతి గృహాలను మంగళవారం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మీ సుధ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం విద్యార్థులకు సెలవులు ఉన్నందున రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో వసతిగృహాల వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి సువార్త మహాసభలు

రేపల్లె, జనవరి 29 ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో బుధవారం నుంచి ఫిబ్రవరి 3వతేదీవరకు సువార్త మహాసభలుజరుగుతాయని ఇండియా రూరల్ ఇవాంజలికల్ ఫెలోషిప్ సంస్థ పరిపాలనాధిపతి రెబ్బా జాన్‌పాల్ (చంటి) మంగళవారం తెలిపారు.

## 'ఉపాధి హామీ పథకంతో రైతులకు మేలు'

నిజాంపట్నం, జనవరి 29 ప్రభాతవార్త: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో సైడు కాల్వలు, పంట ఓదె కాల్వల మరమ్మతుల వలన రైతులకు అధిక ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర మౌలికసదుపాయాల శాఖామాత్యులు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. మంగళవారం జరిగిన మండల పరిషత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. చెరువుల పూడికతీత వలన ఎక్కువ నీటిని నిల్వ చేసుకోవచ్చున్నారు. ఇళ్ళస్థలాలు లేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకంలో ఇస్తామన్నారు. మండలంలో ఎయిడ్స్ రోగులకు ఆర్థికసహాయం అందించేందుకు కృషి చేయాలని కూచినపూడి ఎంపిటిసి పులిగడ్డ కోటేశ్వరరావు కోరారు. ఈ సమావేశానికి ఎంపిపి ప్రసాదం వాసుదేవ అధ్యక్షత వహించగా మండల ఉపాధ్యక్షుడు నర్రా నాగేశ్వరరావు, ఎండిఓ బత్తుల సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పావలా వడ్డీ రుణాలతో పొదుపు సంఘాలకు ప్రయోజనం

భట్టిప్రోలు,జనవరి29 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాల స్థితిగతులను మెరుగుపర్చేందుకే పావలా వడ్డీకే రుణాలు అందిస్తున్నట్లు రాష్ట్రమంత్రి మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని సూరేపల్లి గ్రామంలో భట్టిప్రోలు ఆంధ్రాబ్యాంకు ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలకు చెక్కుల పంపిణి జరిగింది. ఎంపిపి తూనుగుంట్ల లక్ష్మీ పార్వతిసాయిబాబా అధ్యక్షత వహించారు. మోపిదేవిమాట్లాడుతూ పేదల సంక్షేమానికిఎన్నికల్లో చేసిన వాగ్ధానాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి అనేక పథకాలనుప్రవేశపెట్టారన్నారు. స్పందన, మైక్రోఫైనాన్స్ వంటి సంస్థలు ఇచ్చే అధికవడ్డీకి నష్టపోకుండా పావలా వడ్డీకు రుణాలు అందజేస్తున్నామన్నారు. డిఆర్‌డిఎ ప్రాజెక్టు అధికారి అనిమిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎటువంటి హామీలులేకుండా మహిళల పొదుపు గ్రూపులపై ఉన్న నమ్మకంతో వందల కోట్ల రూపాయలనుబ్యాంకులు అందిస్తున్నాయన్నారు. బ్రాంచ్ మేనేజరు పి.విజయకుమార్ ప్రసంగించారు. సూరేపల్లికి చెందిన 16 గ్రూపులకు రూ.30.9 లక్షల చెక్కులను మంత్రి మోపిదేవి అందజేశారు. అదే విధంగా ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసుకున్న 23 మంది లబ్దిదారులకు జాతీయ ఉపాధిహామీ పథకం కింద రూ.3200 వంతున చెక్కులను పంపిణి చేశారు. కార్యక్రమంలో జడ్పీటిసి తూనుగుంట్ల శ్రీధర్, ఎంపిడిఓ కె.పృధ్వీరాజ్, తహసీల్దార్ టి.నాగసుబ్రహ్మణ్యం, సర్పంచ్ మోర్ల సత్యనారాయణ, ఉపసర్పంచ్ బుజ్జి, ఎంపిటిసి జంగం సుబ్బారావు, హౌసింగ్ ఎఇ వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు తూనుగుంట్ల సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి గాయాలు

రేపల్లెరూరల్, జనవరి 29 ప్రభాత వార్త: నిజాంపట్నం మండలం లోని అడవులదీవి గ్రామానికి చెందిన కఠారి నాగేంద్రం(48) తాడిచెట్టు నుంచి కల్లు కుండ దింపుతుండగా మోకు జారి కింద పడిపోయాడు. నడుముకు గాయమైంది. మంగళవారం 108 వాహనంలో రేపల్లె ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు.

## పేదల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం

రేపల్లెరూరల్, జనవరి 29 ప్రభాతవార్త

జాషువానగర్‌కు చెందిన పేదల ఇళ్ళ స్థలాల సమస్య పరిష్కరించకుంటే రాష్ట్రస్థాయిలో ఉద్యమాలను తీవ్రతరం చేస్తా మని ఎమ్మార్పీఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు పిల్లి మాణిక్యారావుమాదిగ అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ ఎం.శేషిరెడ్డితో మాట్లాడుతూ కలెక్టర్, ఆర్డీఓ లతో మాట్లాడగా తహశీల్దార్ సమస్యను పరిష్కరించగలరని చెప్పారన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ నేడే జిల్లా కలెక్టర్ నుంచి లెటరు అందినదని, విచారణ ప్రారంభిస్తానని శేషిరెడ్డి చెప్పారు.కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ కన్వీనర్ జి.సుదర్శ నరావు, వెంకటస్వామి, పమిడిపాటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు. మంగళవారం దీక్షలో గూడూరు ఆరోగ్యం, కావూరి విజయమ్మలు పాల్గొన్నారు.

## దేవసహాయం మృతికి మంత్రి సంతాపం

రేపల్లెరూరల్, జనవరి 29 ప్రభాతవార్త

నగరం మండలంలోని ధూళిపూడికి చెందిన రిటైర్డు విడిఓ చిలకా దేవసహాయం మృతికి మంగళవారం రాష్ట్ర మౌలికసదుపాయాల, పెట్టుబడులు, ఓడరేవులు, విమానయాన, సహజవా యువు శాఖల మంత్రి మోపిదేవి వెంకటరమణరావు సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రభుత్వం పరంగా సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతల కృష్ణయ్య, జడ్పీటిసి విచారపు ప్రేమసుధాకర్, చిరకాల చలమయ్య, మార్కెటింగ్ యార్డు డైరెక్టర్ సజ్జనరావు, ఆరుంబాక బాబూరావు, వెలగపూడి ఉదయభాస్కర్, నగరం సొసైటీ అధ్యక్షుడు విచారపు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోర్టుతీర్పును ఖాతరు చేయని అధికారులు: రమాదేవి విమర్శ

రేపల్లెరూరల్, జనవరి 29 ప్రభాత వార్త:ఇళ్ళ స్థలాలు మంజూరుకు సంబంధించి సుప్రీం కోర్టును సైతం రెవెన్యూ శాఖ అధికారులు ఖాతరు చేయకపోవటం దురదృష్టకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.రమాదేవి అన్నారు. మంగళవారం జాషువానగర్ వాసుల ఆమరణ నిరాహార దీక్ష శిబిరం వద్ద ఆమె ప్రసంగిస్తూ పేదల ఆందోళనకు సిపిఎం మద్దతు ప్రకటిస్తున్నంన్నారు. మంత్రి మోపిదేవి వెంకటరమణరావుతో మాట్లాడగా జాషువానగర్ ప్రజలకు సమీపంలోని 85సెంట్లభూమిలో పట్టా లివ్వటానికి సిద్ధంగాఉంటేపేదలు ముం దుకు రావటంలేదని చెప్పారన్నారు. అయితే ఎక్కడైతే పేదలు నివసి స్తున్నారో అక్కడే ఇళ్ళస్థల పట్టాలను పంపిణి చేయాలని సూచించినట్లు ఆమె చెప్పారు. మూడు సార్లు గవర్నర్ అవార్డు పొంది పేదలకు సహాయం చేస్తున్నామంటున్న ఐఆర్ఇఫ్


ప్రసంగిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి డి.రమాదేవి

అధిపతి రెబ్బా ఇమ్మానుయేలు జాషువానగర్ పేదల విషయంలో అడ్డుపడటం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలను కుంగదీసిందన్నారు.ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులకు సరైన గిట్టు బాటు ధర ఇచ్చినట్లైతే భూమి దొరుకు తుందన్నారు. అనంతరం తహశీల్దార్ ఎం.శేషిరెడ్డిని కలుసుకుని పేదల సమస్యలు పరిష్కరించాలని ఆమె కోరారు. త్వరలో పరిష్కరించగలమని శేషిరెడ్డి చెప్పారు.

కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి.నాగాంజనేయులు, కృష్ణమోహన్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జంగం శామ్యేలు, పమిడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 31న పదవీవిరమణ చేయనున్న డిఎస్‌డిఓ కోటం రాజు

గుంటూరుస్పోర్ట్సు, జనవరి 29 ప్రభాతవార్త: జిల్లాలో క్రీడా అభివృద్ధికి విశేష సేవ చేసి అజాత శత్రువుగా పేరుప్రఖ్యాతలు గావించి ప్రతి క్రీడాకారుడు, క్రీడా అధికారుల మదిలో నిలిచిన జిల్లా క్రీడాభివృద్ధిఅధికారిగా పనిచేస్తున్న ఎ.బాలకోటం రాజు ఈనెల 31న పదవీ విరమణ చేయనున్నారు.

2005లో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిగా విచ్చేసిన కోటంరాజు జిల్లా క్రీడా సంఘాలతో మెరుగైన సంబంధాలను ఏర్పరుచుకొని జిల్లాలో పలు రాష్ట్ర, జాతీయ పోటీలకు నిర్వాహణకు తన వంతు సహాయసహకారాలను అందించారు.

గ్రామీణ పోటీలకు జిల్లా స్థాయిలోనే విశేష స్పందన వచ్చే విధంగా తమ సిబ్బందితో మెరుగైన సేవలందించారు. ఈనెల 30న జిల్లా స్పోర్ట్సు అధారటి, శిక్షకులు ఆధ్వర్యంలో ఆయన పదవీ విరమణకార్యక్రమం జరుగునున్నది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మహమ్మద్ ఆలి రఫత్, జాయింట్ కలెక్టర్ కాంతిలాల్‌దండేలు పాల్గొననున్నారు.